జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 22 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9

## సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం

డిమాండ్ మేరకు రేకులను అందుబాటులో ఉంచేలా చర్యలు

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హామీ



2లో...

● పోలీస్ నిఘా నిద్ర పోతుంది.. ● రౌడీయిజం రాజ్యమేలుతుంది... ● అల్లరిమూకల ఆగడాలకు అంతేలేదు.. ● అదుపు చేసే పోలీసుల జాడేలేదు.. ● భద్రాద్రి జిల్లాలో వరుస ఘటనలు.. ● భయాందోళనలో ప్రజలు ● జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారించరూ..



# పోలీస్ నిఘా... నిద్రపోతుంది..!

2లో..

ప్రజల ప్రాణమానాలను కాపాడే పోలీసులు నిర్లక్ష్యం వహించడంతో ఏ బిడ్డ ఇది నా అడ్డ అనే చందంగా కొందరు రౌడీ మూకలు రాజ్యమేలుతున్నారు. పోలీసు నిఘా నిద్రపోతూ ఉన్నట్టు ఉండడంతో అల్లరి మూకల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. ఎక్కడ చూసిన ఏదో ఒక ప్రాంతంలో పోలీసు యంత్రాంగానికి సవాలు విసురుతూ మందుబాబులు వీరంగం చేస్తూ హల్ చల్ సృష్టిస్తున్నారు. ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల పర్యవేక్షణ సన్నగిల్లుతుందని ప్రజల నుంచి విమర్శలు గుప్పిస్తున్నారు.

◆ కొత్తగూడెం, ప్రజాజ్యోతి






# ష్.. గప్ చుప్...

**సైలెంట్ గా సెటిల్ మెంటా....?**
**పట్టుకున్న ఇసుక లారీ ఆమ్యామ్యాలతో అంతా రైట్ రైట్...**
**ఏంది సంగతి చెప్మా..!**

*లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):*

కంచె చేన్నుమేస్తుందా...అనే చందంగా ఈ శాఖలో అధికారుల వ్యవహార శైలి ప్రశ్నార్ధకంగా మారింది. విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారుల రూట్ తప్పుతుందా అనే సందేహం కలగక మానదు. వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ ప్రాంతం నుంచి బయలుదేరిన ఇసుక లారీ లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ప్రాంతంలో సంబంధిత అటవీశాఖ అధికారి వెంబడించి పట్టుకున్నారు. ఈ సంఘటనలో అసలు విషయం ఏమిటంటే షేక్ పెద్దబాదుల్లాకు చెందిన

మిగతా 2 లో...

## సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం



*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):*

సింగరేణి సంస్థకు జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్, సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరపున డైరెక్టర్ ఇ అండ్ ఎం. శ్రీ డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్

మిగతా 2 లో...



# ఆర్ టిఓ కార్యాలయంలో.. త్రిమూర్తులు

**వారు చెపితే అంతా ఓకే**

**ఆ ముగ్గురు మాటున నడుస్తున్న నయా దందా**

*కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):*

ఆ కార్యాలయంలో అధికారుల ఆదేశాలు చెప్పిన చెల్లవు. పాటించాల్సిన నిభందనలు నిలువునా పాతరేసి ఆ ముగ్గురే త్రిమూర్తుల అవతారం ఎత్తి త్రినయంగా వ్యవహరిస్తున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే మేము చెప్పిందే శాసనమిక్కడ ఎవరికి చెప్పుకున్న ఏమి చేయరు ఇక్కడా

మిగతా 2 లో...



## ఆర్ టిఓ కార్యాలయంలో త్రిమూర్తులు

(మొదటి పేజీ తరువాయి...)



ప్రజాజ్యోతి
10 Dec 2024 - Page 1
ఇక్కడంతా...
దళారులదే పెత్తనం
వాహనదారులను దోచుకుంటున్న వైనం
చోద్యం చూస్తున్న అధికారఘనం

అన్నచందంగా సాక్ష్యాత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ఆ త్రిమూర్తుల కనుసన్నల్లో రాజ్య మేలుతుంది. ఆ కార్యాలయం ఎక్కడో కాదు. కొత్తగూడెం పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న జిల్లా రవాణా శాఖ కార్యాలయం. ఈ కార్యాలయంలో ఏజెంట్లు దళారుల పెత్తనం ఒకవైపు అయితే, ఆ ముగ్గురు శాసించే శాసనం కార్య రూపం దాల్చాల్సిందే.

కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్న విధుల వ్యవహారం పరిశీలిస్తే ఆ త్రిమూర్తులు పన్నిన చక్రవ్యూహాన్ని దాటాలంటేనే సాహసోపేతమైంది. వాహన దారుల రిజిస్ట్రేషన్లు, లైసెన్స్ లు, బ్రేక్ , లెసెన్స్ బ్యాడ్జి, వాహన ఇన్సూరెన్సు వీటిని అన్నింటిని వాహన దారుడు చేతుల మీదుగా రావాలంటేనే ఆ త్రిమూర్తుల చేతులు తడిపితేనే పని చకచక సాగుతుంది. రామవరం ప్రాంతంలో ఉన్న వెహికిల్ డ్రైవింగ్ టెస్టులను పరిశీలిస్తే విస్తూ పోయే నిజాలు కళ్లకు కొట్టొచ్చినట్లు కనపడుతాయి. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అధికారులు స్వయంగా పరిశీలించి వాహన దారుడికి మంజూరు చేయాల్సిన పత్రాలను ఈ త్రిమూర్తుల కనుసన్నల్లోనే జారీ అవుతుండడం విశేషము. ఈ త్రిమూర్తులు ఎవరు అనుకుంటున్నారంటే రవాణా శాఖ కార్యాలయం అధికారికి అత్యంత సన్నిహితంగా వ్యవహరించే ముగ్గురే ముగ్గురు లక్ష్మణ్, ప్రసాద్, సైదులు వీరిపట్ల పలు ఆరోపణలు వాహనదారుల నుంచి వెలువడుతున్నపటికి పట్టనట్లు వ్యవహరించడం వెనుక అయ్యవారి ఆశీర్వవాదం బలంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

## ష్..గప్ చుప్...

(మొదటి పేజీ తరువాయి...)




లారీ నెంబర్ ఎపి39 టిఎస్9988 తో ఇసుకను లోడ్ చేసుకుని శుక్రవారం బయలుదేరింది. ఆ లారీలో 12 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఇసుకను లోడ్ చేసుకుని వెళ్తుండగా చాతకొండ పంచాయతీ ప్రాంతంలో సంబంధిత అటవీశాఖ అధికారి అడ్డు తగిలి పట్టుకున్నారు. ఆ లారీ పట్టుకున్న సమయం రాత్రి 10:44 నిమిషాలు . అయితే పాల్వంచ ప్రాంతంనుంచి సాయంత్రం 5:45 కు బయలుదేరిన వాహనం అదే రోజున చంద్రుగొండ ప్రాంతానికి తరలించాల్సింది. పాల్వంచ నుంచి చంద్రుగొండ ప్రాంతానికి తక్కువ వ్యవధిలోనే వెళ్లాల్సిన లారీ రాత్రి సమయంలో అటుగా రావడం ఏమిటి.. ఫారెస్ట్ అధికారి అడ్డు తగిలి పట్టుకోవడం ఏంటి... తిరిగి అక్కడి నుంచి వెళ్లిపోవడం ఏంటని అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులు దూర దృష్టితో విచారిస్తే అసలు నిజం నిగ్గు తేలాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

## సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం

(మొదటి పేజీ తరువాయి...)

కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్ ,ఎండి ఎన్ ఎన్ బలరామ్ కు అందజేశారు. ఈసందర్భంగా సీఎండీ మాట్లాడుతూ రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్ ను మరింతగా పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు కూడా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

# పోలీస్ నిఘా నిద్ర పోతుంది..

**కొత్తగూడెం / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**



సామాన్య మానవులు రాత్రి వేళలో బయటకు రావాలంటేనే భయం గుప్పెట్లో పెట్టుకుని రావల్సిందే. ఇక పోతే ఒంటరిగా మహిళలు అర్ధరాత్రి నడిచిన వేళల్లోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు బాపూజీ కలలుగన్న సాంకేతికానికి తలంపులు తెచ్చినట్లుగా ఉంది. గంజాయి మత్తులో యువత సృష్టించే వీరంగం మందుబాబులు నడిరోడ్డుపై ప్రదర్శించే రౌడీయిజానికి అంతేలేకుండా పోయింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ యంత్రాంగం ఉన్నట్లా లేనట్లా అనే సందేహం ప్రజల నుంచి పెద్ద ఎత్తున తలెత్తుతుంది. అందుకు కారణం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రాంతంలో ఇటీవల జరిగిన వరుస ఘటనలు పోలీస్ వ్యవస్థకే తలంపులు తెచ్చేవిగా కనపడుతున్నాయి. మచ్చుకు కొన్ని పరిగణనలోకి తీసుకుంటే కొత్తగూడెం మునిసిపల్ పరిధిలోని బూడిదగడ్డ ప్రాంతంలో ఓ వ్యక్తి తన అనుచరగణంతో వెళ్లి మరణాయుధాలతో అతనిని హెచ్చరిస్తూ మా మాట వినకుంటే చంపేస్తాం. పోలీసులు మమ్మల్ని ఏం చేయలేరు. ఇలా వెళ్లి ..అలా వచ్చేస్తాం.. అని చెప్పడం వెనుక పోలీసుల విధులు వెక్కిరించే విధంగా ఉన్నాయి. అంతేకాకుండా చుంచుపల్లి పంచాయతీ పరిధిలో చైన్ స్నాచర్స అధికమై వారంలోనే మూడు సంఘటనలు చోటు చేసుకోవడంతో మహిళలు భయాందోళనలో ఉన్నారు. మేమున్నాం అంటూ భరోస కల్పించే రక్షక భటులే పట్టనట్టు వ్యవహరించడంతో మహిళలు చైన్ స్నాచర్స్ చేతిలో దెబ్బతినాల్సివచ్చింది. లక్ష్మీదేవి పల్లి పంచాయతీ పరిధిలో జోక్యం చేసుకోరాదని ఒకవైపు పోలీస్ చట్టాలు బలంగా చెపుతున్నప్పటికీ మితిమీరి పోలీస్ సార్లు కావాలని భూ పంచాయతీలలో తలదూర్చి పోలీస్ వ్యవస్థకే తలంపులు తెస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఈ వరుస ఘటనలతో పాటు ముందుంది ముసళ్ల పండుగ అన్నట్లు యువతకు అత్యంత జల్సాగా మారిన డిసెంబర్ 31 వేడుకలు రాక ముందే ఆయా అడ్డాలలో యువకులను సమకూర్చుకుంటూ తప్పతాగి చిందులు వేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించేందుకు ఆయా ప్రాంతాల్లో సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలోని ప్యూన్ బస్తీ లో ఓ మహిళను కిడ్నాప్ చేసేందుకు మారువేషాలలో ప్రయత్నించడం సంచలనం రేపింది. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు సరిపెట్టుకోకుండా ఇటీవల కాలంలో బైక్ దొంగతనాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అరికట్టాల్సిన పోలీసు అధికారులు విధులు పకడ్బంధీగా అమలు చేసేందుకు నిఘా నేత్రాన్ని ప్రతిష్టం చేసేందుకు నేరాల నియంత్రణ అదుపు చేసేందుకు కట్టుదట్టమైన చర్యలకు పూనుకోక పోతే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేర చరిత్రగల జిల్లాగా పేరు గాంచడం తధ్యమంటూ మేధావి వర్గం యోచిస్తుంది. ఈ విషయంలో జిల్లా పోలీస్ పెద్దబాస్ దృష్టి సారించి నిబంధనలు కటువుగా అమలు చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భద్రాద్రి రామయ్యకు వెండి పళ్లెం బహుకరణ



**భద్రాచలం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అమెరికాకు చెందిన భక్తుడు శనివారం వెండి పళ్లెం బహుకరించారు. అమెరికాకు చెందిన భక్తుడు సందీప్, శాంతి దంపతులు 648 గ్రాములతో తయారుచేయించిన వెండి పళ్లేన్నిఆలయ ఉద్యోగులు, అర్చకులకు అందజేశారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, డిసెంబర్ 21,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు , కార్యకర్తలు టపాసులు కాలుస్తూ, కేకును కట్ చేసి ప్రజలకుకేకు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రెడ్యా నాయక్, అంతోటి రాకేష్, పర్వతపు ఉపేంద్ర చారి, కాలే అభినయ్, బానోతు బాబురావు, బాదావత్ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి )**

రానున్న రోజుల్లో థర్మల్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు రవాణా సాఫీగా సాగేందుకు ఇకపై రోజుకు కనీసం 40 రేకులను అందుబాటులో ఉంచాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దీనిపై అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు. శనివారం రైల్ నిలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడం కోసం రోజుకు 40 రేకుల అవసరం ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ఏళ్లుగా సమన్వయంతో సేవలు అందిస్తున్నాయని, ఇకపైనా డిమాండ్ మేరకు రేకులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో సింగరేణి జీఎం (మార్కెటింగ్ ) రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**చర్ల, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గురుదేవ్ విద్యాలయము నందు ఒక రోజు ముందుగా శనివారం నాడు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆద్యులైన శ్రీ శ్రీనివాస రామానుజం గారి చిత్రపటానికి గణిత ఉపాధ్యాయ బృందం పుష్పాలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు సుమారు 350 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని, గణితంలో విభిన్న అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులను తయారు చేసుకుని, స్టాల్స్ ఏర్పాటు చేసుకుని, ఈ స్టాల్స్ ని చూడడానికి వచ్చిన విద్యార్థినీవిద్యార్థులకు చక్కగా తమదైన శైలిలో వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహింపజేసిన గణిత ఉపాధ్యాయులు బి.మేఘన, పి. స్వాతి, నాగేంద్రమ్మ, భార్గవి, ఇందిర మరియు మౌనిక లను, ప్రాజెక్టుల రూపకల్పనలో చక్కని ప్రతిభ కనబరిచి, ఎంతో ఓర్పు తో స్టాల్స్ చూడడానికి వచ్చిన ప్రతి విద్యార్థికీ వివరిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అందరినీ అభినందించారు. గణితం మన జీవన గమనంలో చాలా ఉపయోగకరమని ,ప్రతి విద్యార్థి గణితాన్ని ఇష్టంగా నేర్చుకోవాలని సూచించారు. గణిత ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులకు అకడమిక్ కోఆర్డినేటర్ ఎం.వి.సుబ్రమణ్యం, జి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# సర్వ శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: (ఏ. ఐ. ఏస్. ఏఫ్)

### కస్తూర్బా విద్యార్థులతో కలిసి నిరసన

### సమస్యను పరిష్కరించి పాఠాలు కొనసాగేలా చూడాలి



**జూలూరుపాడు, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాల విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయులు పదవ తారీకు నుండి సమ్మెలో ఉండడం వల్ల విద్యార్థులకు ఎలాంటి తరగతులు జరగడం లేదని పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడం విద్యార్థులు అయోమయానికి గురి అవుతున్నారని . అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి నిరసన కార్యక్రమం చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశి (ఏ.ఐ.ఏస్.ఏఫ్)మండల కార్యదర్శి sk చాంద్ పాషా మాట్లాడుతూ గత 12 రోజులగా ఉపాధ్యాయులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించాలి. ఇక్కడ 06 వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులు చదువుకుంటున్నారు కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ పదవ తరగతి పరీక్షలు షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఈ సమయంలో ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థిగా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజీబీపీ ఉపాధ్యాయుల డిమాండ్స్ న్యాయమైనవే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయుల మరి విద్యల సమస్యలు పరిష్కరించాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వం శి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు , అనిల్ బాలాజీ ,సాయి తేజ పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



**ఇల్లందు, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

ఈ నెల 23న జెకె కాలనీలోని బ్లాక్ డైమెండ్ స్టేడియంలో జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం ఏరియా జియం వీసం కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకల్లో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్, తెలంగాణా రుచులతో కూడిన స్టాల్స్, సింగరేణి పుట్టినిల్లు చరిత్ర ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, త్రాగునీరు, షామీయానాలు, అంబులెన్స్, ప్రధమ చికిత్స కోసం డాక్టరు, సిబ్బంది ఏర్పాటు, తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (ఇ అండ్ యం) నాగరాజు నాయక్, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (సివిల్) రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గృహాల పరిశీలన

**ఇల్లందు, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓల్డ్ కాలనీ, జెకె కాలనీలోని సింగరేణి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్స్ లను శనివారం ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డితో పాటు కమిటీ సభ్యులు, డిప్యూటీ స్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, ఎస్సీ సివిల్ వెంకటేశం, సీనియర్ పిఓ అజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా హరిత గృహాలు ఎంపిక కోసం క్వార్టర్స్ ఆవరణలో పెంచుతున్న మొక్కలు పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా తీర్చిదిద్దిన గృహాలను పరిశీలించి పర్యావరణహితంగా పచ్చదనంతో కళకళ లాడే ఉద్యోగుల క్వార్టర్స్ ఎంపిక చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.



## కార్మిక హక్కుల సదస్సు ను జయప్రదం చేయండి

### విశ్వహిందూ మహాసంఘ్ తెలంగాణ అధ్యక్షులు మద్దిశెట్టి



**జూలూరుపాడు, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

డిసెంబర్ 23 వ తారీఖున జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎల్లంకి గార్డెన్లో తెలంగాణ విశ్వహిందూ మహాసంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కార్మికుల సమస్యల పరిష్కార సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ హిందూ మహా సంఘ్ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఓ ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం స్థానిక ఎల్లంకి గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు ర్యాలీ జరుగుతుందని అనంతరం జరిగే శాంతియుత సభకు ప్రజలు తరలిరావాలని ఈ సభలో కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బిజెపి బి జె ఎం సి జాతీయ అధ్యక్షులు అర్ణాబ్ చటర్జీ, జాతీయ చైర్మన్ బిశ్వప్రియ రాయి చౌదరి, బిజెపి జాతీయ నాయకులు భారత ప్రభుత్వ సలహాదారు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మంత్రిత్వ శాఖ రామ్కుమార్ వాలియా, మహారాష్ట్ర రాష్ట్ర మహా మంత్రి మహావీర్ కొరవి, బిజెపి బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ప్రశాంత్ కుమార్, బిజెపి బిజె యం సి నేషనల్ జనరల్ సెక్రెటరీ యష్ పవర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోడం సీతాకుమారి భూక్య రవి. కుదురుపాక నిర్మల పైదా సోము,తదితరులు పాల్గొన్నారు .

## డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి తేవాలి

### సిపిఐ పార్టీ నిరసన, వినతిపత్రం



**జూలూరుపాడు, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

జూలూరుపాడు మండల పరిధిలోని బేతాళ పాడు పడమట నర్సాపురం పెద్ద హరిజనవాడ పాపకొల్లు తో పాటు అనంతరం గ్రామాలలో కిడ్నీ సమస్యలు బాధితులు పెరగడంతో డయాలసిస్ చేయించుకోవాలంటే దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని శనివారం సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు డయాలసిస్ సెంటర్ ని కిడ్నీ బాధితుల అవసర నిమిత్తం ఏర్పాటు చేయాలని దూరప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాలంటే స్లాట్ బుక్ చేసిన రోజుల తరబడి అక్కడ డయాలసిస్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం చొరవ తీసుకొని డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు అదేవిధంగా పిహెచ్సి ని సిహెచ్ సి గా అప్గ్రేట్ త్వరగా చేయాల్సిన డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, గుండె పిన్ని వెంకటేశ్వర్లు. షేక్ నాగుల్ మేర, షేక్ చాంద్ పాషా రాజు, లచ్చయ్య. శివకృష్ణ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మలకు హాజరైన- కోరం సురేంధర్

**టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**



మండలంలోని కిష్టారం గ్రామంలో ఇటీవల చనిపోయిన కంగల లక్ష్మయ్య దశదినకర్మకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరై కంగాల లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ నాయకులు ఇదిగణేష్, రవి, బొల్లి కృష్ణ , చింతా రాంబాబు, కంగల భద్రయ్య, కుంపటి బెంజిరావు, కంగల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

### కొత్వాల నాయకత్వంలో పాల్వంచలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన




**పాల్వంచ, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యావత్ భారతదేశం ప్రజలు ఖండిస్తున్నారని,అమిత్ షా ను కేంద్ర మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,అమిత్ షా భారతరత్న అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు, పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు,అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన అమిత్ షా,అంబేద్కర్ పై వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు,అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు,ఒక శక్తి అని, ఆయన యావత్ భారతదేశ ప్రజలకు ఆరాధ్యుడు అని కొత్వాల అన్నారు,అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రం పరిగణించి,అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కొత్వాల డిమాండ్ చేశారు, తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కొత్వాల వెల్లడించారు,ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కాల్వ భాస్కర రావు,బద్ది కిషోర్,ఆచార్యులు,కనగాల నారాయణ రావు, బాలినేని గేశ్వరరావు,వెంకటేశ్వర్లు,జమ్ముల సీతారాంరెడ్డి,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము,చాంద్ పాషా,దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్,బాశబోయిన అశోక్,ఉండేటి శాంతివర్ధన్, కటుకూరి శేఖర్,భూక్యా గిరి ప్రసాద్,కొత్తపల్లి రవి,వీరమల్ల గణేష్,బండి నాగరాజు,సత్తార్,కొండల రావు,నగేష్,రాము,,నల్లమల్ల సత్యం,ఏలూరి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం వైపు చూస్తున్న ప్రజలు

**–వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించాలి**

**–ఆదివాసి, దళిత సమస్యలపై ఉద్యమించాలి**





*ఇల్లందు, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:* ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ పేర్కొన్నారు. ఇల్లందులో జరుగుతున్న సీపీఎం జిల్లా 3వ మహాసభలు శనివారం రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు సిద్ధాంతాలే శరణమని తెలిపారు.వర్గపోరాటాలు విస్తృతంగా నిర్వహించాలని,ఆదివాసి,దళితసమస్యలపై ఉద్యమించాలని కోరారు.
బిజెపి ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కేరళ తరహా క్షేత్రస్థాయి ఉద్యమాలకు నాంది పలకాలని, అఖిల భారత స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమాల నిలయం కావాలన్నారు. సిపిఎం పార్టీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను చూడవద్దని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళిత, గిరిజన సమస్యలు వర్గ పోరాటం వర్గ సమస్యల పట్ల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల పోరాటాలు చేసి పార్టీ బలపడుతుందని తెలిపారు. కేరళ రాష్ట్రంలో క్షేత్రస్థాయి సమస్యలను వెలుగులోకి తీసి వాటి పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందని, కేరళ తరహా ఉద్యమాలకు తెర లేపాలన్నారు. రానున్న రోజుల్లో కమ్యూనిజమే దేశానికి దిక్సూచి అనే స్పష్టం చేశారు. కొత్తగూడెం జిల్లాలో గత ఏడాది కాలంలో రాష్ట్ర స్థాయి ఐద్వా, పర్స సత్యనారాయణ శత జయంతి మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మిలిటెంట్ పోరాటాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కావాలని, ప్రస్తుతం పోరాటాలు, ఉద్యమాలకు అనుకూలమైన వాతావరణం ఈ జిల్లాలో ఉందని తెలిపారు. ఎక్కడైతే ఆదివాసి, గిరిజన జాతుల పట్ల జరిగే అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తారో అక్కడ కమ్యూనిస్టుల ఆధిపత్యం పెరుగుతుందని తెలిపారు. సీపిఎం పార్టీ కుటుంబ సభ్యులను ఎప్పటికప్పుడు పరామర్శించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన కోసం ఉద్యమాలు, పోరాటాలు చేయాలని ఉద్యోగుల డిమాండ్స్ కార్యాచరణ రూపొందించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న ఆలోచనలకు అనుగుణంగా కమ్యూనిస్టు కుటుంబాలకు వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఆర్థికంగా దోపిడీకి పాల్పడుతున్న 20 శాతం వర్గంపై 80 శాతం బాధితులను కూడగట్టి వారి పక్కన నిలబడి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనుల అవకతవకులు, కూలీల పెంపకం, వేతనాల చెల్లింపు కోసం నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు మంచి వాతావరణం ఉందని దీన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎస్సీ, గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలి. పంచాయతీ పరిధిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం దీక్షలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. రాబోయే ఐదేళ్లలో జిల్లాను శాసించే విధంగా కమ్యూనిస్టు ఎదగాలన్నారు. సాహిత్యాన్ని చదవాలని, అర్థం చేసుకోవాలని, భారతదేశాన్ని అర్థం చేసుకోవాలంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోరాటాలను అర్థం చేసుకునే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ఆదివాసి గిరిజనులను వదలకుండా వారి సమస్యలపై నిరంతరం వర్గపోరాటాలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు పక్కనపెట్టి ఉద్యమాలు పోరాటాలు చేయాలని కొత్తగూడెం జిల్లాలో పోరాటాలలో నెంబర్ వన్ స్థానంలో నిలవాలని స్పష్టం చేశారు. ముందుగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, ఇల్లందు ప్రాంత నేతలు పాల్గొన్నారు.

# పోరాట ఓనమాలను నేర్పిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు

**ఘనంగా బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభ**



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):* దోపిడీకి గురవుతున్న ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉద్యమాల ఓనమాలను దిద్దిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం సిపిఐఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభలో కనకయ్య మాట్లాడుతూ 1978 ఎమర్జెన్సీ నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమాలను నిర్వహించిన చంద్రరావు, భీష్మారావులపై అక్కస్సుతో నరంతక నక్సలైట్లు కాపు కాసి 1985 సంవత్సరం నవంబర్ 5వ తారీఖున పూర్వపు భద్రాచలం డివిజన్ లోని విఆర్ పురం మండలం జీడిగుప్ప వద్ద కాపు కాసి అత్యంత కిరాతకంగా నరికారని ఆ దాడిలో భీష్మ రావు అక్కడికక్కడే మృతిచెందగా 38 రోజులపాటు మృత్యువుతో పోరాడి బండారు చంద్రరావు డిసెంబర్ 13న అమరుడయ్యారని గుర్తు చేశారు. భౌతికంగా చంద్రరావు మన మధ్య లేకపోయినా ఆయన నేర్పిన ఉద్యమ పాఠాలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బండారు చంద్రరావు పేరుమీద మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

**అమరవీరుల త్యాగఫలమే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి**
**యలమంచి రవికుమార్**

ఈ ప్రాంత ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన అమరవీరుల త్యాగ ఫలితంగానే ఈరోజు భద్రాచలం నియోజవర్గం అభివృద్ధి చెందిందని సిపిఐ ఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ పేర్కొన్నారు. బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభకు రవికుమార్ హాజరై మాట్లాడారు. కుటుంబాల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మి ఈ ప్రాంత ప్రజల కోసం తుది శ్వాస విడిచే అంతవరకు బండారు చంద్రరావు యలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బివిఎస్ రామయ్య శ్యామల వెంకటరెడ్డి బత్తుల భీష్మారావు వంటి నాయకులు ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని రోజులలో ప్రజలను చైతన్య పరుస్తూ జమీందార్ గిరి, పెత్తందారులకు వ్యతిరేకంగా కూలిపోరాటాలు, ఆదివాసీల పోరాటాలు నిర్వహించి మన్యం అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి అమరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఐఎం పార్టీ ప్రస్తుతం కష్టకాలంలో ఉన్నప్పటికీ తిరిగి పుంజుకొని భద్రాచలం గడ్డపై ఎర్ర జెండాను ఎగిరేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజక వర్గం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రలను నేటితరం యువతకు తెలియజేస్తూ పార్టీని పునర్మించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా రవికుమార్ పిలుపునిచ్చారు. చంద్రరావు 39వ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా పార్టీ జెండాను ఎలమంచి రవికుమార్ ఆవిష్కరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జివిఎస్ శంకరరావు, చంద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి సీత లక్ష్మి , సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, చుక్క మాధవరావు, ఏ.రత్నం, ధనకొండ రాఘవయ్య, అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర ,నకరికంటి నాగరాజు, కనకశ్రీ , కుంజ శ్రీనివాస్ కోరాడ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# మహిళలకు క్రీడా పోటీలు



**టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:** సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ మహిళలకు, సేవా సమితి సభ్యులకు టేకులపల్లి హైటెక్ కాలనీలో క్రీడా పోటీలు నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు వీసం రమ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు తమ రోజువారి పనుల ఒత్తిడిల నుండి సేదతీరుట, మానసికంగా, ఆరోగ్యంగా ఉండడానికి వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవం వేడుకల్లో జియం చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ఓ సి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పృథ్వీరాజ్ చౌహాన్ విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించాలి



*పాల్వంచ, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):* పాల్వంచ మండల కేంద్రంలో పృథ్వీరాజ్ చౌహాన్ విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించాలి అని డిమాండ్ చేస్తున్నా సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షుడు భరత్ భానోత్భారత హైందవ ధర్మ వీరుడు పృథ్వీరాజ్ చౌహాన్, క్రీ"శ" 1149 ఉత్తర భారతదేశంలో అజ్మీర్. ఢిల్లీ రాజ్యాలను పరిపాలించారు, చౌహాన్ వంశస్థులు చెందిన అయినా 20 సంవత్సరాలలో 1169లో పట్టాభిషేకం పొంది ఎందరు రాజ్యమును ఓడించి వారి రాజ్యాలను కైవసం చేసుకున్నారు 1191లో షాపుద్దీన్ ఘోరీ మహమ్మద్ ఇరాన్ కైబర్ పంజాప్ పై 1.20 లక్షల సైనికులతో ఢిల్లీపై దండయాత్ర కు వచ్చారు, పృథ్వీరాజ్ చౌహాన్ 150 మంది రాజులను ఏకం చేసి మూడు లక్షల సైనికులు గోరి మహమ్మద్ పై దండయాత్రకు దిగాడు, మహమ్మద్ గౌరిపై పృథ్వీరాజ్ చౌహాన్ ఓడిపోయాడు, తదానంతరం పృథ్వీరాజ్ చౌహాన్ మరియు అతని స్నేహితుడిని బంగ్లాదేశ్ లో యుద్ధ సైనికులు గా బంధించారు, పృథ్వీరాజ్ చౌహాన్ కళ్ళల్లో అగ్ని సూలాలతో పొడిచారు. గుడ్డివాడైన, అందుడైన పృథ్వీరాజ్ చౌహాన్, బాణం విసిరి గోరి మహమ్మద్ ను చంపినాడు, అతనిని చంపి పృథ్వీరాజ్ చౌహాన్ వీరమరణం పొందినారు అలాంటి మహోన్నత వ్యక్తి ఢిల్లీని పరిపాలించిన చివరి హిందూ రాజు, పృథ్వీరాజ్ చౌహాన్ గారి విగ్రహాన్ని పాల్వంచ మండల కేంద్రంలో ప్రతిష్టించాలని సేవాలాల్ సేన డిమాండ్ చేస్తుంది.

# కేఓసి మైన్ లో పర్యటించిన డైరెక్టర్ ఆఫ్ పిపి - జి. వెంకటేశ్వర రెడ్డి



*టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:* ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితలగనిలో సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్, ప్లానింగ్ జి వెంకటేశ్వర రెడ్డి శనివారం పర్యటించారు. వారు ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల గురించి, బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ పనులు, బ్లాస్టింగ్ తదితర విషయాల గురించి జిఎం వీసం కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని వారు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని వారు సూచించారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలి అలాగే యంత్రాల పనిగంటలని పెంచుకొని సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు మేనేజర్ సౌరబ్ సుమన్, సర్వే ఆఫీసర్ గంగాధర్ రావు సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్టీ ట్రైబుల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏ ఈ దేవా

*టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని విద్యుత్ శాఖలో ఎస్టి ట్రైబుల్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం నిర్వహించగా ఈ ఎన్నికల్లో ఏ.ఈ దేవాను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రామకృష్ణ ఎల్ ఐ, జి కిషన్ ఏ ఏ ఈ, శంకర్ ఎల్ ఐ, రీజనల్ సెక్రటరీగా నారాయణ ఫ్ఎం, ట్రెజరర్ గా బి.గౌతమ్ సబ్ ఇంజనీర్, అడ్వైజర్లుగా బి. కిరణ్ కుమార్ ఏడిఈ, జె. రాంబాబు ఏడిఈ, ఏ వెంకటరామ్ ఎల్ఐ లను ఎన్నుకున్నారు.



# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):*




ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసికార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించేగుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవ రావు, ఏవో రమాదేవి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు ఉంటే జాగిలాలకు చిక్కినట్టే

★ గంజాయి పై ప్రజలకు అవగాహన కార్యక్రమం





*టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:*

మత్తు పదార్థాలను కనిపెట్టేందుకు జాగిలాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను సూచనల మేరకు గంజాయి, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ ను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో టేకులపల్లి మండలంలోని పాత గంజాయి నేరస్తుల ఇళ్లల్లో, నిర్మానుష్య ప్రదేశాలలో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ జాగిలం హ్యాండ్లర్ వెంకటేష్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థలకు గంజాయిపై అవగాహన కల్పించే కార్యక్రమంలో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ అనంతరం సీఐ మాట్లాడుతూ యువత గంజాయి మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావొద్దు అని.. వాటికి ఆకర్షితులు అయి ఆరోగ్యాలను ,జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా చదువు పై దృష్టిసారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియచేయాలని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి విషయం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి వంటి మాదకద్రవ్యాలను త్రాగిన కలిగి ఉన్న చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ తనిఖీలలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

*పాల్వంచ, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):*

అంతర్జాతీయ ధ్యాన దినోత్సవమును, పురస్కరించుకొని శనివారం నాడు, కె.టి.పి.ఎస్ ఏడవదశ యాజమాన్యం, కె.టి.పి.ఎస్ ఏ కాలనీ పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూవ్ మెంట్ వారి ఆధ్వర్యంలో, డి.ఎ.వి స్కూల్, విద్యార్థి, విద్యార్థినులతో, కె.టి.పి.ఎస్ కాంప్లెక్స్ అభ్యుదయ స్కూల్ విద్యార్థి, విద్యార్థినులతో, భారీర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ భారీర్యాలీ డి.ఎ.వి స్కూల్ నుండి బయలుదేరి, కాలనీల మార్గంగుండా అభ్యుదయ స్కూల్ విద్యార్థి విద్యార్థినులను కలుపుకొని, ఏడవ దశ★చీఫ్ ఇంజనీర్ చేతులమీదుగా ధ్యాన జెండా ఆవిష్కరించుకొని, కాలనీ పుర వీధులగుండా, భారీర్యాలీగా బయలుదేరి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్ మెంట్ కేంద్రం వరకు జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిధులు ఏడవ దశపాలకుర్తి, వెంకటేశ్వరావు, (చీఫ్ ఇంజనీర్), ఎం.శ్రీనివాసరావు, (ఎస్.సి), యుగపతి(ఎస్.సి), డి.వై.సి.సి.ఎ.నాగరాజు, నైస్ షాజీ, ప్రిన్సిపాల్ డి.ఎ.వి స్కూల్ రమ, అభ్యుదయ స్కూల్ ప్రిన్సిపాల్ కె.టి.పి.ఎస్.మరియు ధ్యాన, యోగ గురువులు, నాగేశ్వరావు, సారయ్య, శ్రీనివాసరావు(బాబ్జీ), సుధ, అరుణా, ప్రముఖులు, ధ్యాన, యోగ, అభిమానులు, పాల్గొనడం జరిగినది.




# ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికుల పని ఒత్తిడిని తగ్గించాలి

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి )*

ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్క్ చేస్తున్న కార్మికులపై పని భారం ఎక్కువ అవుతుంది అని, వారు చేసే పని కాకుండా బాత్రూమ్స్ కూడా క్లీన్ చేయించుకొనటం వలన పని వారిని ఎక్కువైతుందని ఎం యస్ పి మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మహిళా అధ్యక్షురాలు గుండె సుహాసిని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానీ స్కావెంజర్ చేసే పని కూడా వాళ్ళనే చేయమండటం వలన వాళ్లకి అనారోగ్యానికి గురై పని భారం ఎక్కువ అవుతుందని, అలాగే మధ్యాహ్నం సమయంలో వాళ్లు భోజనం చేయడానికి కానీ వాళ్లు పని దుస్తులు మార్చుకోవడం కోసం వాళ్ళకి ఒక రూము ఏమీ లేదు అని, దీన్ని పరిగణలోనికి తీసుకొని సూపర్డెంట్, ఆర్ ఎం ఓ రూము కేటాయించాలని కోరారు. వర్కర్ లందరికీ జీతాలు రాక నాలుగు నెలలు కాబోతోంది వాళ్ళ ఇంటి కుటుంబ జీవనం గడపలేకపోతున్నారని, తక్షణమే వాటిపై చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ ని ఒత్తిడి తెచ్చి వారికి నెలసరి జీతాలు వేపించేలా చేయాలి కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా దేపంగి రమణయ్య మాదిగ ఎం ఎస్ పి తెల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు, వేల్పుల సూర్యవాణి, రావులపల్లి ఈశ్వరయ్య, భద్రాచలం సీనియర్ నాయకులు కనుక శ్రీనివాస్, తోకల దుర్గాప్రసాద్, బొక్కా రాంబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు



# త్రివేణి పాఠశాలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం




*పాల్వంచ, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ):*

పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్న గణిత శాస్త్ర దినోత్సవం, స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవమును అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నేతాజీ గారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి గంగాధర్, ప్రభాకర్, రామకృష్ణ, సృజన మరియు వాణి అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో అలంకరించారు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటమును ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్య అతిధిగా విచ్చేసిన పాఠశాల( సి ఆర్ వో )కె. మురళి కృష్ణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు, తరువాత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో గణ నివాళి అర్పించారు, తరువాత పాఠశాలలో విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి, చిత్రలేఖనం మరియు గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు, అనంతరం పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు గణ సన్మానం చేసారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మరియు (సి ఆర్ వో )కాట్రగడ్డ మురళి కృష్ణ గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమాలలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ శ్రీమతి జి. కవిత గారు క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ గారు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.



*దమ్మపేట, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి );*

ఏఐటీయూసీ అనుబంధ భారత్ కార్ యూనియన్ నూతన కమిటీ శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గా జంగా రఘు, ఎండీ సాదిక్ లను ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు తెలియజేశారు. సభ్యులు మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధంగా ఉన్న భారత్ కార్ యూనియన్ స్వర్గీయ కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయన అకాల మరణం తో ఇప్పుడు నూతన కార్యవర్గాన్ని భాస్కరరావు స్ఫూర్తితో ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు ఆశయసాధనకు అనుగుణంగా భారత్ యూనియన్ పనిచేస్తుందని, యూనియన్ సభ్యులకు ఏ కష్టం వచ్చిన ఆదుకోవడానికి సభ్యులంతా ఏకతాటి పై ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్ళమూడి ప్రసాద్, కోలా నవీన్ , యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి

*టేకులపల్లి: డిసెంబర్ 22, ప్రజాజ్యోతి:*



టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ శాస్త్ర సాంకేతిక రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో గణిత టీచర్స్ స్వరూప, సురేష్, రాణి లెనిన్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసీ బ్రాంచ్ సెక్రటరీగా బండారి



**ఇల్లందు, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

ఐఎన్టియుసీ బ్రాంచ్ సెక్రటరీగా బండారి నాగేశ్వరరావును ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవరెడ్డి, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ తెలంగాణ మినిమం వేజెస్ కమిటీ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగ రాజన్ సహకారంతో శనివారం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ బండారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పదవి ఇవ్వడం సంతోషకరమని, ఎందుకు సహకరించిన అగ్ర నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ప్రతి సమస్యను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవీ వచ్చేందుకు సహకరించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అందుకు తమ వంతు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహబూబ్, వర్క్ షాపు ఫిట్ సెక్రటరీ మధు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బార్ రెస్టారెంట్లు వివిధ రాష్ట్రల జిల్లాలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలి

**పాల్వంచ, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ):**




బార్ రెస్టారెంట్లు వివిధ రాష్ట్రంలో కానీ జిల్లాలో కానీ పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేకూర్చే విధంగా రాష్ట్ర జిల్లా అధికారులు పేద కార్మికులకు పక్షాన నిలబడతారని ఆశిస్తున్నాను తోగూడెం క్రషర్ మిల్స్ 20 సంవత్సరాల నుంచి పాత బకాయిలు ట్రాన్స్కో 100 కోట్ల రూపాయలు పాత బకాయిలు వాటిపై చర్యలు తీసుకునే విధంగా ట్రాన్స్కో అధికారులు విజిలెన్స్ రాష్ట్ర ట్రాన్స్కో విజిలెన్స్ జిల్లా ట్రాన్స్కో విజిలెన్స్ అధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదావిచ్చే విధంగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోకపోతే అప్పటినుంచి ఇప్పటివరకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర కాని జిల్లా అధికారులు ఫేవరెట్ ఫ్రెండ్ గాని మీ పింఛన్లు గాని రాకుండా గౌరవ జిల్లా కోర్టు గాని హైకోర్టును రాబోయే రోజులు పిటిషన్ వేస్తామని లేని పక్షంలో నకిలీ మద్యం క్రషర్ తో గూడెం రాజ్యమేనాలపై చట్టపరంగా రాజ్యాంగపరంగా ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా మీకు తెలియ పరుస్తున్నాం.

## చిల్డ్రన్స్ లేక్ పార్క్ ట్రిమ్మింగ్ పనులు పరిశీలన

**ఇల్లందు, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని చిల్డ్రన్స్ లేక్ పార్క్ నందు జరుగుతున్న ట్రిమ్మింగ్ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్క్ లో గడ్డి పెరిగి ప్రజలకు ఇబ్బంది అవుతున్న దృశ్య వెంటనే ట్రిమ్మింగ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. గత 2 రోజులుగా ట్రిమ్మింగ్ పనులు చేరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. చిన్న పిచ్చి మొక్క కూడా కనబడకుండా పూర్తిగా తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడలు

### స్టేట్ స్పోర్ట్స్ కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి ధన్యవాదాలు

### విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపిన స్టేట్ మీట్



**పాల్వంచ, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ):**

పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల(సిఒఈ)లో గత మూడు రోజులుగా నిర్వహించిన స్టేట్ స్పోర్ట్స్ మీట్ విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని నింపింది, ఈనెల 19న ప్రారంభమైన ఈ క్రీడలు 21వ తేదీ శనివారంతో ముగిశాయి, చివరి రోజు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ పివియన్ పాపారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత చూస్తుంటే నా బాల్యం గుర్తుకొస్తుందన్నారు, క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరకదృఢత్వాన్ని ఇస్తాయన్నారు, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పల్గొనడమే ఒకరకంగా గెలుపొందడమని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు, అయినా గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా పోటీల్లో క్రీడాస్ఫూర్తితో పాల్గొని విజయం కోసం తపించడం అభినందనీయమన్నారు, చదువు – క్రీడలు జోడెద్ల లాంటివి, సంక్షేమ గురుకులాల ఓ ఎస్డీ వివేకానంద, రైలు పట్టాలలా జోడేదెలవంటివి క్రీడలు, చదువు లు అని సంక్షేమ గురుకులాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఓ ఎస్డీ వివేకానంద అన్నారు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యంత అవసరమైనవిగా భావించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్బోధించారు, కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం గత నాలుగు రోజులుగా నిర్వహించిన పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, అనంతరం అండర్ 14 అండర్ 17 అండర్ 19 మూడు విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, ఓఎస్డి కె.వివేకానంద, మల్టీజోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, జోనల్ ఆఫీసర్స్ కొప్పుల స్వరూపరాణి, విద్యారాణి, స్థానిక ప్రిన్సిపాల్ పివియన్ పాపారావు, ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ అన్వేష్, యన్.నాగేశ్వర రావు, సీనియర్ ప్రిన్సిపల్స్ డా.కందాల లిల్లీ, ఎం.పద్మావతి, గంటేల సునీత, యస్పిరాజు, మాదాసు స్వరూ పరాణి, సూపరింటిండెంట్ సంజీవ్ రెడ్డి, డా. కన్నెకంటి వెంకటేశ్వర్లు, మైథిలి, తుమ్మల విజయదుర్గ, ఐనాల సైదులు, ఫికల్ డైరెక్టర్స్ వెంకట్రెడ్డి, బాలసుందరం ఇనోక్, భాస్కర్ గౌడ్, ఆదిబాబు, నిరంజన్, యల్.రమేష్, వంగా రవి, అల్లూరి వామన్, కె.శ్రీధర్, శీలం క్రిష్ణారెడ్డి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పూసపాటి సరోజ, సిహెచ్.కవిత, ప్రీతి, కుసుమ, హారీ నవీణ్, బి.లక్ష్మ, జమ్ముల చంద్రశేఖర్, లక్ష్మ, రామకృష్ణ, రంగారావు, ప్రసాద రావు, రాజేశ ్వర రావు, య స్కె. పాషా, త దిత రులు పాల్గొన్నారు, పండగ వాతావరణంలో గత మూడు రోజులుగా పాల్వంచ బాలుర గురుకులంలో రసవత్తరంగా కొనసాగిన స్టేట్ స్పోర్ట్స్ మీట్ 2024 ఘనంగా ముగిసింది, ఓవరాల్ ఇన్చార్జ్ సట్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె.వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో విద్యార్థులు అంతర్జాతీయ రికార్డులు సైతం చేరుకోవడం గమనార్హం,

**గేమ్స్ & స్పోర్ట్స్ లో బహుమతుల వివరాలు**

అథ్లెటిక్స్ వ్యక్తిగత ఛాంపియన్షిప్ యం. నితిన్, జోన్ –4 (అండర్ 14 విభాగం) కె.మల్లేష్ – జోన్ 7 (అండర్ 17 విభాగం) బి.భానుప్రసాద్ –జోన్ 7 (అండర్ 19 విభాగం) అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాల్లో వరుసగా జోన్ – 5, జూన్ –2, జోన్ – 7 అథ్లెటిక్స్ లో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించాయి.

**గేమ్స్ లో వ్యక్తిగత ఛాంపియన్షిప్**

జోన్–3 (అండర్ 14 ఓభాగం)
జోన్ –5( అండర్ 17 విభాగం)
జోన్ –4 (అండర్ 19 విభాగం)
గేమ్స్ & స్పోర్ట్స్ ఓవరాల్ చాంపియన్షిప్ అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాల్లో వరుసగా జోన్– 4, జోన్–6, జోన్7.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ఆరంభ సభను జయప్రదం చేయండి: కల్లూరి

**చర్ల, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి )**

డిసెంబర్ 26నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నూప తిరుపతి అధ్యక్షతనజరిగిన సిపిఐ పార్టీ చర్ల మండలం కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్రసమితి సభ్యులు, భద్రాచల డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన వాడవాడలా పెద్ద ఎత్తున సిపిఐ జెండాలు ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. భారతదేశంలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక జాతియ పార్టీ సిపిఐ అని, నిత్యం పేద ప్రజల కోసం పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 100వ శతాబ్ది ఉత్సవాల ప్రారంభ బహిరంగసభను దృష్టిలో పెట్టుకొని నల్గొండలో నిర్వహించబోయే 100వ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు భద్రాచలం డివిజన్ నుంచి వందలాదిగా సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష మందితో నిర్వహించ తలపెట్టబోయే ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ డి రాజా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించనున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి వేలాదిమంది సిపిఐ కార్యకర్తలు రక్త



తర్పణం చేశారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి లక్షలాది మందికి భూమిని పెంచిన చరిత్ర సిపిఐదే అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, సీనియర్ నాయకులు పాల్వంచ రామారావు, నానుపల్లి భద్రం, పోడియం ఆదిలక్ష్మి, మల్లన్న నాగేశ్వరరావు, ఉప్పులూరి నాగరాజు, చల్లా లక్ష్మీనారాయణ, కోటి ముత్యాలరావు, కాకర్ల అనసూయ, మోట్ల ఆదిలక్ష్మి, మునిగల రామారావు, నెల్లూరు కృష్ణార్జునరావు, కల్లూరి సీతారాములు, పదం రాజు , కుంజా లక్ష్మయ్య రామయ్య, మడకం శ్రీను, మడివి దేవయ్య, మడివి బాలరాజు, పొడియం సీతక్క, పర్షిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

**దమ్మపేట, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి );**

జననేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో జగన్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నలుమూలలనుంచి హాజరైన ఆయన అభిమానులు భారీ కేక్ ను కట్ చేసి ఆనందోత్సాహాలతో జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో జగన్ అభిమానులు మాట్లాడుతూ అధికారపక్షంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రజల పక్షాన పోరాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ఎనలేని కృషి చేస్తున్నారని, జగన్ కు ఎల్లవేళలా తమ మద్దత్తు ఉంటుందని తెలిపారు. ఈ సంబరాలలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, బొల్లిన ఉదయ్, అడపా సాయి, చారుగుండ్ల ప్రదీప్, తెల్లమేకల సత్యనారాయణ, నందిగం శ్రీరామ్ చారి, దాసరోజు లక్ష్మాచారి, తంగెళ్ళపల్లి సాయి కుమార్, మానం తేజ, చక్రాల పోలరాజ్, చక్రాల సాయి, చక్రాల శ్రీనివాస్ రావు, తట్టుకోళ్ళ నాగరాజు, బత్తుల సాయి, కొండా యుగంధర్, కుప్పాల నాగరాజు, ఎండి ఫిరోజ్, ఆరేటి రాజు, తట్టుకోళ్ళ మధు, నంగెండ్ల ప్రసాద్ తధితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు





**అశ్వారావుపేట, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసి తప్పించుకు తిరుగు తున్న పాత నేరస్తుడిని పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కరుణాకర్ తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. ఎస్సై యాయతి రాజు తమ సిబ్బందితో కలిసి జంగారెడ్డిగూడెం రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా మారం మునియ అను వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్ సిబ్బంది ఆపి విచారించగా తన పేరు మునియ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన వ్యక్తినని వ్యసనాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగిలించి అమ్ముకొని అట్టి డబ్బులను జల్సాలకు వాడుకుంటున్నానని ఒప్పుకున్నాడు. అతని గురించి పూర్తిగా విచారించగా అతనిపై గతంలో పలు పోలీస్ స్టేషన్లలో 61 కేసులు నమోదయి ఉన్నట్లు తెలిసాయన్నారు. మారం మునయ్య వద్ద నుండి 7 ద్విచక్ర వాహనాలను పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని పంచనామా ముగించిన అనంతరం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించనునట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐ యయాతి రాజు, హెడ్ కానిస్టేబుల్ పి నాగేంద్రరావు, కానిస్టేబుల్ ఎన్ వెంకటేశ్వరరావును సిఐ కరుణాకర్ అభినందించారు.

**ద్విచక్ర వాహనాలు కొనుగోలు అమ్మకాల విషయంలో జాగ్రత్తగా ఉండండి.. సిఐ కరుణాకర్**

తమ పాత ద్విచక్ర వాహనాలను అమ్మే సమయంలో, కొనుగోలు విషయంలో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనం ఎవరి పేరు మీద ఉంటే వారి పైనే కేసు నమోదు అవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సిఐ కరుణాకర్ అన్నారు. కొందరు దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ఖరీదుకు అమ్మే ప్రయత్నం చేస్తారని, ప్రజలు ఎటువంటి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను కొనవద్దని అటువంటి వాహనాలు కొనుగోలు చేసి కేసులు పాలు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాయాతి రాజు, హెడ్ కానిస్టేబుల్ పి నాగేంద్రరావు, కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**



**టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 12 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో సమ్మెలో భాగంగా చేస్తున్న నిరసన ధర్నాకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మద్దతును, సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాల్వంచ బస్టాండ్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన మహా నిరసన ర్యాలీలో పాల్గొని తదనంతరం సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 12 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించుటకు చర్చలకు పిలవకుండా తాత్సారం చేయడం సరైనది కాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, కేజీబీవీలో చదువుతున్న పేద విద్యార్థినీలకు విద్యాపరంగా నష్టం జరగకుండా చూడాలని, ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని, ఈలోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, వెంటనే రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మె శిబిరంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.ఉమాదేవి, జిల్లా కౌన్సిలర్ ఏ.చెన్నారావు, ఎస్.ఎస్.ఏ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య, ప్రధాన కార్యదర్శి చందుభట్టు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్దు, ముఖ్య సలహాదారు వనమా సురేష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి.

**కోయగూడెం ఓసి, జాతీయ రహదారి బాధితులకు న్యాయం చేయాలి.**

**సిపిఎం రేపాకుల శ్రీనివాస్ డిమాండ్**

**టేకులపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని రైతులు సాగు చేస్తున్నటువంటి పోడు భూములు, వేరే ఇతర భూములకు పట్టాలి వాళ్ళని వారి డిమాండ్ చేశారు. కోయగూడెం ఓసి నిర్వాసితులకు సమస్యల పరిష్కారానికై పోరాటం ఉదృతం చేస్తాం అని వారు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు, భూములు కోలిపోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని, వారికి తగ్గ న్యాయం జరిగేలా వారి అండగా సిపిఎం పార్టీ నాయకులు ఉంటామని తెలిపారు. ఇవన్నీ సిపిఎం జిల్లా మహాసభలలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసం నరసింహారావు, కడదుల వీరన్న, పూనం చంద్రశేఖర్, కుంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామాల్లో న్యాయ అవగాహన సదస్సు



**చర్ల, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలంలోని మారుమూల ఆదివాసి గ్రామమైన చింతగుప్ప గ్రామంలో భద్రాచలం మండల లీగల్ సెల్ ఆదారిటీ చైర్మన్ భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని చింతగుప్ప గ్రామంలో న్యాయ అవగాహన సదస్సుతో పాటు పేద ప్రజలకు మెడికల్ క్యాంపును ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజలనుదేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రజలు నేరుగా భద్రాచలం కోర్టుకి సొంతంగా ఎవరి అనుమతులు లేకుండా కోర్టుకు వచ్చి తమ యొక్క సమస్యల పైన దరఖాస్తులు మాకు తెలియపరచినట్లయితే వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని న్యాయపరమైన సమస్యలతో పాటు గ్రామంలో ఉన్నటువంటి అనేక సమస్యలను కూడా పరిష్కారం దిశగా తీసుకెళ్తామని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి శనివారం ప్రజల కోసం పరిపాలించే కోర్టులు గా ఆరోజున కేటా ఇస్తామని ప్రజలందరూ ఈ యొక్క మండల సెల్ అథారిటీ సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య, సత్యనారాయణపురం మెడికల్ సిబ్బంది డాక్టర్ దివ్యనయన, డాక్టర్ నగేష్ లతో పాటు, భద్రాచలం న్యాయవాదులు రావి రామ్మోహన్రావు, పారాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, సత్యనారాయణ, లీగల్ ఐడి కౌన్సిల్ భాష్యం శారద, న్యాయవాదులు దాట్ల సంధ్య, రమేష్, సాధన పల్లి సతీష్, తిరుమల రావు, సంతోష్, కోర్టు సిబ్బంది సూపర్డెంట్ బెంజ్ కలర్ సత్యనారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు .



## ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడులకు న్యాయం చేయండి



**ఇల్లందు, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కల్పించాలని ఏజెన్సీ గౌడ కుల హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నరాటి వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు కొత్త వెంకటేశ్వర్లు లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇల్లందు మండలం పోలారంలో గౌడ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసన సభలో సియం రేవంత్ రెడ్డి గౌడ కులస్తులకు రాజ్యాంగ చట్టం మేరకు ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరినప్పటికీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ కుల వృత్తి చేసేందుకు సొసైటీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులను ఐక్యం చేసేందుకు, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సభలు, సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు ఉమ్మగాని సత్యం, బస్వ వెంకటేశ్వర్లు, బత్తిని రామ్మూర్తి, శ్రీరామ్ కోటయ్య, యాసారపు తిరుపతి, రేసు ఏల్లయ్య, బత్తిని సాయన్న, రాంమూర్తి, పబ్బు శ్రీను, సట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్టమస్ సంబరాలు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి )**

భద్రాచలం నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ నందు సెమీ క్రిస్టమస్ సంబరాలను నిర్వహించారు . ఈ కార్యక్రమం లో నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్ టిఎన్జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, అన్ని మతాలను సర్వ సమాన సౌభ్రతత్వంతోని అటు ప్రజలు, ఇటు ఉద్యోగస్తులు మెసులుకోవాలని తెలుపుతూ క్రిస్టమస్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు సాధిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఎకత్వం అనేది భారతదేశానికి మూలతత్వం అని, దాన్ని భారతీయ పౌరులుగా అందరూ... అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో లింగమూర్తి, గాంధీ, పాపారావు శ్రీనివాస్, వెంకట నరసయ్య, మల్లికార్జున్, ప్రసాద్, శ్రీదేవి, లక్ష్మి చంద్రలేఖ, నిఖిత, శాంత, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**బూర్గంపహాడ్,డిసెంబర్21 (ప్రజాజ్యోతి):**

సారపాక ఐటీసీపీఎస్పీడీలో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి ఖమ్మం కలెక్టరేట్ వద్ద డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి శనివారం సారపాక నుంచి 80 కార్లలో ర్యాలీగా తరలివెళ్లారు ఈ ర్యాలీని టీఎస్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, రాష్ట్ర నాయకులు చలా మహేశ్వరరావు.. టీఎస్టీయూసీ మిత్రపక్షాలు, సుమారు 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు

**బూరంపహాడ్,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ స్కూల్ నందు భారతీయ గణిత శాస్త్రవేత్త అపర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులను ఎం తో అద్భుతంగా ప్రదర్శించారు. బాపూజీ ,నేతాజీ, రవీంద్రనాథ్ ఠాగూర్ టీము ల విద్యార్థుల మధ్య నిర్వహించిన వ్యాసరచన,క్విజ్ వంటి పోటీలలో కూడా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ టీము ను గెలిపించుకున్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ దశాంశ పద్ధతిని,త్రికోణమితిని కనిపెట్టి గణిత శాస్త్ర అభివృద్ధి మానవాళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు మీరందరూ కూడా శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో ముగిసిన అథ్లెటిక్ పోటీలు

**కొత్తగూడెం, డిసెంబర్ 21 ప్రజాజ్యోతి**

బహుమతులు పంపిణీ చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాం సీఎం కప్ 2024లో భాగంగా పాల్వంచ మినీ స్టేడియంలో జరుగుతున్న అథ్లెటిక్స్ టేబుల్ టెన్నీస్ పోటీలు శనివారం ముగిసాయి. విజేతలకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు బహుమతులు అందించగా క్రీడాకారులను కోచ్ మహిధర్ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,కరీమ్ పాషా, జయప్రకాష్ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

### విద్యార్థుల గణిత ప్రదర్శన

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 21(ప్రజాజ్యోతి )**



గణిత పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు.గణిత దినోత్సవ వేడుకలను నన్నపనేని మోహన్ హైస్కూల్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రారంభించారు.లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని గుర్తు చేశారు. 20 శతాబ్దంలోని గణిత పితామహులలో శ్రీనివాస రామానుజం ఒకరు అని అన్నారు. అటువంటి గణిత మేధావి జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శన ఎంతో ఉపయోగకరమని స్పష్టం చేశారు.మహనీయుల జయంతుల సందర్భంగా విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. హిట్లర్ విద్యాసంస్థలలో మొదటినుండి మేధావుల ప్రముఖుల జయంతులు వర్ధంతిల సందర్భంగా వ్యాసరచన పోటీలు క్రీడా పోటీలు సాంస్కృతిక కళా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తద్వారా విద్యార్థులలో భయాందోళనలు స్టేజి ఫియర్ వంటి మానిక సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని వారి సందర్భంగా స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ బాబురావు, విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య తో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బ్యాంకు సేవలకు అంతరాయం

**టేకులపల్లి, డిసెంబర్ 21,ప్రజాజ్యోతి:**



ఏపీజీవీబీ బ్యాంకును తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేస్తున్న సందర్భంగా నాలుగు రోజులపాటు బ్యాంకు సేవలకు అంతరాయం ఉంటుందని బ్రాంచ్ మేనేజర్ ఎన్. కిరణ్ తెలిపారు. శనివారం ఏపీజీవీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఏపీజీవీబీ శాఖలను,తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం అవుతాయని చెప్పారు.ఈనెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజులు బ్యాంకు లావాదేవీలకు అంతరాయం ఉంటుందని చెప్పారు. యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొదలగు సేవలు అందుబాటులో ఉండవని తెలిపారు. ఏపీజీవీబీ ఖాతాదారులు ఎవరైనా ఈనెల 27 తేదీ వరకు సేవలు ఉపయోగించుకోవచ్చు అన్నారు. జనవరి నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పేరుతో తిరిగి సేవలు కొనసాగుతాయని ఎన్.కిరణ్ తెలిపారు.ఈ సమయంలో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున, ప్రజలు ఆర్థిక లావాదేవీలు ముందుగానే ప్లాన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. అత్యుత్తమ సేవలందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 21 ప్రజాజ్యోతి:**

భద్రాచలంలో బాలికల ఉన్నత పాఠశాలలో నల్గొండ జిల్లాలో 28, 29, 30 తేదీల్లో జరగనున్న టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎస్.విజయ కుమార్ శనివారం తెలిపారు. ఈ మేరకు ఎంఈవో తోటరమ చేతులమీదుగా మహాసభల వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల్లో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, కార్యదర్శి పుష్పలత, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, సంఘ సభ్యులు సత్యవాణి, నాగ సువర్చల తదితరులు పాల్గొన్నారు.




# ముక్కోటి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలి

### – అధికారులు విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

### ఆర్డీవో దామోదర్ రావు

**భద్రాచలం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం, ఉత్తర ద్వారదర్శనానికి సంబంధించి ఏర్పాట్లు జనవరి 6వ తేదీనాటికి పూర్తిచేయాలని ఆర్డీవో దామోదర్ రావు. అన్నారు . శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో డామోదర్ రావు అన్నిశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ముక్కోటి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు తమకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించేలా విధులు నిర్వహించాలని అన్నారు . ముక్కోటి పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బందోబస్తు, ఇతరత్రా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసుశాఖ సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయని, లాడ్జీ, హోటళ్ల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించాలన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీ టీవీల ఏర్పాటుకు సంబంధించి పనులు ప్రారంభించాలన్నారు. భద్రాచలం, పర్ణశాల దేవాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని, భక్తులు మహోత్సవాలను వీక్షించేలా ఎస్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, హంసవాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేసి బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. భద్రాచలం పట్టణంలో, పర్ధశాలల్లో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో, తహశీల్దార్లు చూసుకోవాలన్నారు. ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టేలా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్కు ఏర్పాటు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలు, జిల్లాలో ప్రముఖ దర్శనీయ స్థలాలు, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియచేసేలా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో ముక్కోటికి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ మొబైల్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని, మందులు, అంబులెన్స్లు అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఎవరైనా భక్తులు గుండెపోటుకు గురైతే సీపీఆర్ ద్వారా శ్వాస అందించేందుకు పోలీసు, గ్రామపంచాయతీ సిబ్బందికి 27న ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. భక్తుల వాహనాల పార్కింగ్, ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. తెప్పోత్సవం, వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధికి రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపేలా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్, ఐటీడీఏ పీవోలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఏఎస్పీ రవీందర్రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



# పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: డీఈవో

### బొమ్మనపల్లి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎఫ్ఎల్ ఎన్ బృందం



**టేకులపల్లి, డిసెంబర్ 21,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని బొమ్మన పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం ఎం.జ్యోతిరాణి ఆధ్వర్యంలో పిటిఎం సమావేశం రాష్ట్ర ఎఫ్ఎల్ఎన్ బృందంతో కలిసి డిఇఓ పిటీఎం సమావేశంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా విద్యార్థులతల్లిదండ్రులను ఉద్దేశించి డిఈ ఓ మాట్లాడుతూపిల్లల చదువుల తీరు తెన్నులపై తల్లితండ్రులు నిత్యం ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి అన్నారు. కేవలం పిల్లలను స్కూలుకు పంపించ గానే సరిపోదని, స్కూల్లో చెప్పిన విష యాలతో పాటు పిల్లల దైనందిన కార్య క్రమాలను తల్లిదండ్రులు క్షుణ్ణంగా పరిశీలించాలనిసూచించారు.ఆటపాటల తోపాటు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వంఅనేక కార్యక్రమాలను చేపడుతోందని,గతంకంటే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు కూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి, అమ్మ ఆదర్శపాఠశాలకమిటీచైర్మన్పొగాకు లక్ష్మి, ఎఫ్ ఎల్ ఎన్ ( ఫౌండేషన్ లిట్రసి అండ్ న్యూమరసి ) రాష్ట్ర ప్రాజెక్టు లీడ్ బి. విశాల్, రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్లు గాయత్రి,నిహిత్,విద్యాశాఖజిల్లాఅకాడమీక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్,జిల్లాసమ్మిళిత విద్యాధికారి సైదులు, జిల్లా విద్యా ప్లానింగ్ అధికారి సతీష్,ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా పరిశీలకుడు కార్తీక్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టీచర్ జర్పల పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఆహ్వానపత్రిక అందజేత

**భద్రాచలం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరగనున్నవైకుంఠ ఏకాదశి మహోత్సవాల ఆహ్వాన పత్రికను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దంపతులకు శనివారం ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. ముక్కోటి వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలి



**భద్రాచలం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు(సీఆర్టీ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారిరాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐటీడీఏ కార్యాలయం ఎదుట తమ సమస్యల పరిష్కారం కోరుతూ సీఆర్టీలు చేస్తున్న ధర్నాకు వారు మద్దతు పలికారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నూతన ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను పట్టించుకోవడంలేదని, ప్రస్తుత పాలకులు కాంట్రాక్టు టీచర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లు గడిచినా పీఆర్సీ బకాయిలు చెల్లించలేదని, ఏడు నెలల నుంచి నెలవారీ జీతాలు విడుదల చేయకపోవడం విచారకరమన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీ టీచర్లు, టీపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలకి సింగరేణీయులు, పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరు పాల్గొనాలి

### జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి కే.శ్రీనివాస రావు



**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

దక్షిణ భారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 136 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మన సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.బలరామ్, ఐ ఆర్ ఎస్ గారు హాజరైతారని జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి కే.శ్రీనివాస రావు తెలిపారు. శనివారం ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడపత్రికను సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ ఆర్ డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు, పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి కే.శ్రీనివాస రావు, డి జి ఎం(పర్సనల్) ఐ ఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, DGM(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డి వై.పి ఎం జి .కె.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పి ఏ K.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు MC.పోస్నెట్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా ఆదివారం కృతిక దీపోత్సవం సందర్భంగా నిత్యకల్యాణం ఉండదని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

## పోగొట్టుకున్న పర్సు అప్పగింత



**భద్రాచలం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణంలో ని అంబేడ్కర్ సెంటర్ పరిధిలో దొరికిన పర్సును ఓ వ్యక్తి పోలీసుల సాయంతో పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే..భద్రాచలం పట్టణంలో వృత్తి రీత్యా చలి కాలంలో రగ్గులు, స్వీటర్లు అమ్ముతూ జీవనంసాగించే రాజేష్ అనే వ్యక్తి రోడ్డుపైఒక పర్సు దొరికింది.దానిలో రూ.15వేలు,బంగారపు ఉంగరం, ఒక జత వెండి పట్టీలు, మెట్టెలున్నాయి. పర్సులో ఉన్న కాగితం లో ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా బాధితురాలిని రాజేష్ సంప్రదించి శనివారం సదరు పర్సును స్థానిక టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాధితురాలు జయమ్మకు అప్పగించారు..కాగా పర్సు పోగొట్టుకున్న మహిళ ఎట్టపాక మండల పరిధిలో గల గోమ్ముకోయ గూడెం కు చెందిన పెనుబల్లి జయమ్మ గా పోలీసులు తెలిపారు. అనంతరం మానవత్వం చాటుకున్న రాజేష్ ను పోలీసులు అభినందించారు.

## శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి



**టేకులపల్లి:డిసెంబర్ 21,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌శాస్త్ర సాంకేతిక రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు..టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో గణిత టీచర్స్ స్వరూప, సురేష్,రాణి లెనిన్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..